TG/TEL/25/A3731

# నిజం
## దృష్టి తెలుగు న్యూస్

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-106 | పేజీలు:-4 | బుధవారం 25-03-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

## ఇక చర్చలకు తావులేదు..

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్ సంచలన ప్రకటన చేసింది.



అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికాతో చర్చలు జరపడం అనేది ఇక "ముగిసిపోయిన అధ్యాయం" మిగతా 2లో

## ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్ఓ చీఫ్

మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు.




మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

## ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్.. లేకపోతే ?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు భారీ వార్నింగ్ ఇచ్చారు.

వచ్చే 48 గంటల్లోగా హర్మూజ్ జలసంధిని తెరిచి వాణిజ్య రవాణాకు ఎటువంటి అవాంతరాయం కలగకుండా చూడాలన్నారు.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు భారీ వార్నింగ్ ఇచ్చారు. వచ్చే 48 గంటల్లోగా హర్మూజ్ జలసంధిని తెరిచి వాణిజ్య రవాణాకు ఎటువంటి అవాంతరాయం మిగతా 2లో

## మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ



- మూసీనదిపై జరిగిన చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు
- కూల్చడం, నాశనం చేయడమే ఆ పార్టీ డీఎన్ఏ
- పేదల ఇళ్లు కూల్చేసి పునరుజ్జీవం అంటే ఊరుకోం

కాళేశ్వరం పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్ష కోట్లు దోచుకుందని.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ పేరుతో దోపిడీకి తెగబడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు ఆరోపించారు. దీనివల్ల చివరకు తెలంగాణ మూసేసే పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. మిగతా 2లో

### జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

# పూర్తి చేస్తాం

- ★ఇక్కడ గెలిచిన అభ్యర్థిని మంత్రిని చేస్తాం
- ★తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- ★కాలుష్యకారక పరిశ్రమలను ౪== బయటకు తరలిస్తామని తెలిపారు.
- ★నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు.
- ★మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు
- ★కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.
- ★రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.
- ★ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు.

మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు?

అసత్య ప్రచారాలు చేయొద్దు..

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం..

వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి..

తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ౪== బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. మిగతా 2లో



### ప్రజలను మోసం చేయడంలో
## హ్యాట్రిక్ కొట్టింది




- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో హ్యాట్రిక్ కొట్టిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన మూడోవసారి బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు వంచించేలా 2026 - బడ్జెట్ ఉందని విమర్శించారు.
- సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పుచేసిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 06 గ్యారెంటీలు,11 డిక్లరేషన్ ల ఊసు మాత్రం ఎందుకు లేపడంలేదని ప్రశ్నించారు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో హ్యాట్రిక్ కొట్టిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన మూడోవసారి బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు వంచించేలా మిగతా 2లో

### అసెంబ్లీలో హరీశ్‌రావు,
## ఉత్తమ్ మధ్య మాటల యుద్ధం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ తెలంగాణ అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.
- వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు.




రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో బియ్యం ఎగుమతుల్లో భారీ కుంభకోణం జరిగిందంటూ తెలంగాణ అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన ఆరోపణలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వేల కోట్ల బ్యాంక్ ఫ్రాడ్, మిగతా 2లో

#### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్..
### ఇక ప్రతి వారం బిల్లులు



తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త అందించారు.

ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులను ఇకపై ప్రతీ వారం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు మిగతా 2లో

### చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో
## ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదు

- పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.
- దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు.



పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు మిగతా 2లో

## బీఆర్ఎస్ పునాదులను ప్రజలు పెకిలించారు



- ఇక ఆ పార్టీ మనుగడ సాధించలేదు.. త్వరలోనే ఫెడరేషన్, కార్పొరేషన్ చైర్మన్ పదవుల భర్తీ: మహేశ్ గౌడ్
- యాదాద్రి డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో పాల్గొన్న టీపీసీసీ చీఫ్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఇక మనుగడ సాధించలేదని, ప్రజలు ఆ పార్టీని పునాదుల నుంచి పెకిలించారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మిగతా 2లో

- పటాన్‌చెరులో 1972 నుంచి ప్రపంచ స్థాయిలో పనిచేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఇక్రిశాట్‌ను అమెరికా సంస్థ లేదా అమెరికా రీసెర్చ్ సెంటర్ అని పిలవడం సీఎం రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యానికి పరాకాష్ట అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.
- సిద్దిపేట జిల్లా పర్యటనలో రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు.
- 'నల్లమల సరిహద్దులు, కృష్ణా--గోదావరి జలాలు, సుంకేశుల ప్రాజెక్టుల మీదే కాదు..కళ్ల ముందున్న సంస్థలపై కూడా సీఎంకు కనీస అవగాహన లేదు.
- ప్రాథమిక అవగాహన లేకుండా సీఎం తెలంగాణ పరువు తీస్తున్నాడు.ఇక్రిశాట్ ఏ ఒక్క దేశానికీ చెందినది కాదు..
- ఇది సీజీఐఏఆర్ వ్యవస్థలో భాగమైన స్వతంత్ర అంతర్జాతీయ పరిశోధనా సంస్థ'అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### అవగాహనలేమితో తెలంగాణ
# పరువు తీస్తున్నాడు

ఇక్రిశాట్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తెలంగాణ పరువు తీయొద్దు

ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిలో భారీ స్కాం



పటాన్‌చెరులో 1972 నుంచి ప్రపంచ స్థాయిలో పనిచేస్తున్న అంతర్జాతీయ సంస్థ ఇక్రిశాట్‌ను అమెరికా సంస్థ లేదా అమెరికా రీసెర్చ్ సెంటర్ అని పిలవడం సీఎం రేవంత్‌రెడ్డి అవగాహన రాహిత్యానికి పరాకాష్ట అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. 'నల్లమల సరిహద్దులు, కృష్ణా--గోదావరి జలాలు, సుంకేశుల ప్రాజెక్టుల మీదే కాదు..కళ్ల ముందున్న సంస్థలపై కూడా సీఎంకు కనీస అవగాహన లేదు. ప్రాథమిక అవగాహన లేకుండా మిగతా 2లో

### సీఎం పాత్ర పోషిస్తా..
## మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు



- తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తనకున్న సంబంధం గురించి, సినిమాల్లో తన నటనాభిలాష గురించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు మిగతా 2లో

# ఇక చర్చలకు తావులేదు..

అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తేల్చి చెప్పారు. గతంలో వాషింగ్టన్‌తో జరిపిన చర్చలు తమకు కేవలం విశ్వాసఘాతుకం, చేదు అనుభవాన్ని మాత్రమే మిగిల్చాయని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇకపై అమెరికాతో ఎలాంటి రాయబారాలకు ఆస్కారం లేదని ఆయన స్పష్టం చేశారు.గతంలో కుదిరిన అణు ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడాన్ని ప్రస్తావిస్తూ అరాగ్చీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన మాటపై నిలబడే నైజం అమెరికాకు లేదని, కేవలం మోసపూరిత ధోరణి ప్రదర్శిస్తోందని ఆయన విమర్శించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న 48 గంటల గడువులు, అల్టిమేటం వంటి బెదిరింపులకు ఇరాన్ లొంగిపోదని ఆయన స్పష్టం చేశారు. తమ దేశ ప్రయోజనాల పరిరక్షణకు ఎలాంటి నిర్ణయం తీసుకోవడానికైనా సిద్ధమని హెచ్చరించారు.దౌత్యపరమైన మార్గాలు మూసుకుపోయాయని ఇరాన్ ప్రకటించడంతో గల్ఫ్ ప్రాంతంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా కమ్ముకుంటున్నాయి. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష సైనిక ఘర్షణకు దారితీయవచ్చని అంతర్జాతీయ పరిశీలకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రపంచ రాజకీయాలపై, ముఖ్యంగా చమురు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని అంచనా వేస్తున్నారు.

## ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్ఓ చీఫ్

ఇరాన్‌లోని నతాన్జ్ అణు కేంద్రం, ఇజ్రాయెల్‌లోని దిమోనా అణు సదుపాయం ఉన్న నగరంపై దాడులు జరిగినట్లు వచ్చిన నివేదికలతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు.ఈ ఘటనలపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు చేస్తోందని టెడ్రోస్ తెలిపారు. ప్రస్తుతానికి రేడియేషన్ స్థాయుల్లో ఎలాంటి అసాధారణ పెరుగుదల నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నా, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పు సృష్టిస్తుందని హెచ్చరించారు. అన్ని పక్షాలు అత్యంత సైనిక సంయమనం పాటించాలని, శాంతే ఉత్తమ ఔషధమని పిలుపునిచ్చారు. యుద్ధం శాంతిని తీసుకురాదని, రాబోయే తరాలకు ద్వేషించడానికి కొత్త కారణాలను మాత్రమే నేర్పుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అణు ప్రమాదాలు సంభవిస్తే స్పందించేందుకు ఇప్పటికే 13 దేశాల్లో తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు.ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. అందులోనూ మొదట అతిపెద్ద ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుంటామని తన సోషల్ మీడియా పోస్టులలో స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్ నౌకాదళం, వాయుసేనతో పాటు యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలను నిర్వీర్యం చేశామని, తమ సైనిక లక్ష్యాలకు దగ్గరగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, హర్మూజ్ జలసంధి తెరిచే ఉందని, కానీ శత్రుదేశాలకు మాత్రం ప్రవేశం లేదని ఇరాన్ కౌంటర్ ఇచ్చింది.

## ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల డెడ్‌లైన్.. లేకపోతే ?

కలగకుండా చూడాలన్నారు. లేకపోతే యుఎస్ఏ సంయుక్త రాష్ట్రాలు గతంలో ఎన్నడూ చూడని విధంగా దాడి చేస్తాయని తెలిపారు.పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమై నాలుగు వారాలు గడుస్తున్నా ఉద్రిక్తతలు ఇంకా చల్లారడం లేదు కాదు కదా మరింత పెరుగుతున్నాయి. నిన్న( శనివారం) ఇరాన్ తన ప్రాంతానికి 4వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్సియా దీవిలోని అమెరికా స్థావరంపై దాడి చేసి అందరిని షాక్‌కు గురిచేసింది. దీంతో ఉద్రిక్తతలు మరోసారి పెరిగాయి.తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. " 48 గంటల్లోగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే అమెరికా ఆ దేశంలోని అన్ని పవర్ ప్లాంట్లపై దాడికి తెగబడుతుంది. వాటిలో అతిపెద్దదానిపై మట్నదటగా దాడి చేస్తుంది". అని తన ట్రూత్ పోస్టులో రాసుకొచ్చారు.అయితే నిన్న ట్రంప్ యుద్ధంపై భిన్నంగా స్పందించారు. అమెరికా యుద్ధం విషయంలో ఇదివరకే తన లక్షాలను చేరుకుందని కనుక సైనిక చర్యను తగ్గించే విషయంలో ఆలోచిస్తున్నామన్నారు. కాగా ఈ రోజు మరోసారి ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

మూసీ పునరుజ్జీవంపై ఆదివారం ఓ హోటల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో రాంచందర్‌రావు మాట్లాడుతూ పెన్షన్లకు, ఉద్యోగుల జీతాలకు, రైతు భరోసాకు, ప్రభుత్వాన్ని నడిపేందుకు పైసల్లేవంటూ నిత్యం మాట్లాడే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మూసీ ప్రక్షాళనకు మాత్రం రూ. లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి తీసుకొస్తారని ప్రశ్నించారు. అప్పు చేసి సొమ్ము తీసుకొచ్చి, ఆ అప్పు భారాన్ని సామాన్యులపై వేస్తే బీజేపీ ఊరుకోదని హెచ్చరించారు.55 కి.మీ. మూసీ సుందరీకరణకు ముందుగా రూ. 5 వేల కోట్లు వ్యయం అవుతుందని చెప్పి తీరా సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) ప్రజెంటేషన్ రోజున రూ. 7 వేల కోట్లు అవుతుందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని వృథా చేసే పనులను బీజేపీ అడ్డుకుంటుందని రాంచందర్‌రావు చెప్పారు. డీపీఆర్ ప్రకటన రోజున 10 వేల ఇళ్లు స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని సీఎం వివరించారని.. కానీ అసెంబ్లీలో మాత్రం కేవలం 1,400 ఇళ్లను కూల్చాల్సి వస్తుందని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. కూల్చడం, నాశనం చేయడమే కాంగ్రెస్ డీఎన్ఏ అని దుయ్యబట్టారు.50 మీటర్ల వరకూ మూసీ బఫర్ అని నిర్ధారించిన ప్రభుత్వానికి.. నార్సింగి వద్ద మూసీలోనే కడుతున్న బహుళ అంతస్తుల భవనం కనిపించడం లేదా అంటూ విమర్శించారు. పేదల ఇళ్లు, స్థలాలను బలవంతంగా లాక్కొని, వాటి మీద గాంధీ విగ్రహం పెడతామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. పేదలకు ముందుగా పునరావాసం కల్పించాకే మూసీ ప్రక్షాళనకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు. అనంతరం మహారాష్ట్ర వాటర్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్ అడ్వైజర్ శ్రీరాం వెదిరె పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రసంగించారు.

## ప్రజలను మోసం చేయడంలో హ్యాట్రిక్ కొట్టింది

2026 - బడ్జెట్ ఉందని విమర్శించారు. సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పుచేసిన ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 06 గ్యారెంటీలు,11 డిక్లరేషన్ ల ఊసు మాత్రం ఎందుకు లేపడంలేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుంది తప్ప, ప్రజల సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. బడ్జెట్లో బీసీల 42 శాతం రిజర్వేషన్ ప్రస్తావనేలేదని ఏటా ఇరవై లక్షల కేటాయిస్తామన్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు రూ.60వేల కోట్లు మంజూరు చేస్తామని కేవలం 20 వేల కోట్లు కేటాయింపులతోనే సరిపెట్టిందన్నారు. మూడోసారి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచేలా ఉందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నాయకులు నందిమల్ల అశోక్, ముస్లిం మైనారిటీ నాయకులు జోహెబ్ హుస్సేన్, దళిత నాయకులు పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పునాదులను ప్రజలు పెకిలించారు

ప్రజలు కొన్ని సీట్లు ఇచ్చారని, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం సున్నాకు తెచ్చారన్నారు. ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలిచారని, ఇప్పుడు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్‌కు గెలిచే పరిస్థితులు లేవని చెప్పారు. ఆదివారం భువనగిరిలో డీసీసీ జిల్లా అధ్యక్షుడు బీర్ల అయిలయ్య అధ్యక్షతన నిర్వహించిన డీసీసీ కార్యవర్గ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజలు ఆస్వాదిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో మంచి ఫలితాలను అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాల్లో 100 సీట్లు, పునర్విభజన జరిగితే 160 స్థానాలకు 140 సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు కొంత అసంతృప్తి ఉందని, అయితే కొన్ని కారణాల వల్ల నామినేటెడ్ పదవుల భర్తీలో కాలయాపన జరిగిందని చెప్పారు. త్వరలోనే ఫెడరేషన్, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ పదవులను భర్తీ చేస్తామన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడికి న్యాయం చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అన్ని వర్గాలు, కులాలు, మతాలకు చెందిన పార్టీ అని, కష్టపడినవారికి పదవులు దక్కుతాయనడానికి తనతో పాటు వేదికపై ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలే నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలకు క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు అండగా ఉండి ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి కార్యక్రమం నల్లగొండ జిల్లా ప్రజలకు ఎంతో ముఖ్యమని.. ప్రాజెక్టు కొనసాగడానికి పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు.టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జిల్లాల పర్యటన చేపట్టారు. రాష్ట్రంలోని 36 డీసీసీలకు 14 డీసీసీలను ఆయన ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే. జిల్లాల పర్యటనల్లో భాగంగా డీసీసీ కార్యవర్గం, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేస్తారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లాలో పర్యటించిన ఆయన.. బుధవారం మెదక్ జిల్లాలో పర్యటిస్తారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వీలును బట్టి మిగిలిన జిల్లాల పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌పై కసరత్తు జరుగుతోంది. కాగా, టీపీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్‌గా సోమవారం గాంధీభవన్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## సీఎం పాత్ర పోషిస్తా.. మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తనకున్న సంబంధం గురించి, సినిమాల్లో తన నటనాభిలాష గురించి ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నుంచి సినిమా వేషాల వరకు మల్లారెడ్డి ఎప్పుడూ తన మాట తీరుతో వార్తల్లో నిలుస్తుంటారు. రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్‌రెడ్డి మినహా మరో పవర్‌ఫుల్ నాయకుడు లేరని తాను గతంలోనే చెప్పానని గుర్తుచేశారు. గతంలో జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో రేవంత్ ఒక్కరే గట్టి నాయకుడని తాను నొక్కి చెప్పినట్లు ప్రస్తావించారు. 'రాజకీయాలు ఎలా ఉన్నా.. ఎవరు అవునన్నా, కాదన్నా తాను, రేవంత్‌రెడ్డి అన్నదమ్ములమే' అని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.సినిమాలపై తనకున్న మక్కువను మల్లారెడ్డి మరోసారి బయటపెట్టారు. ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ నటుడు పవన్ కల్యాణ్ హీరోగా నటించి, ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో విలన్ పాత్ర కోసం దర్శకుడు హరీశ్‌శంకర్ తనను అడిగారని పేర్కొన్నారు. అయితే, ఆ విలన్ పాత్రకు తాను నో చెప్పానని ఆయన తెలిపారు.

# జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తాం

జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు. నగరాలపైనే రాష్ట్రాల ప్రగతి ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఢిల్లీలో కాలుష్యం వల్లే స్కూల్స్, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారని ప్రస్తావించారు. ముంబైలో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని చెప్పుకొచ్చారు. చెన్నై, బెంగళూరులోనూ ట్రాఫిక్ కష్టాలు తప్పట్లేదని అన్నారు. మానవ తప్పిదాల వల్లే అనేక కష్టాలు వస్తున్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ అంటే లేక్స్ అండ్ రాక్స్ సిటీ అని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీగా పిలుస్తున్న ప్రాంతం ఒకప్పుడు ఒరిజినల్ సిటీ అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిద్దిపేట గడ్డపై సంచలన రాజకీయ హామీ ఇచ్చారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే, ఆ ఎమ్మెల్యేను నేరుగా మంత్రివర్గంలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. సిద్దిపేటలో జరిగిన రైతు మహోత్సవంలో పాల్గొన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.దశాబ్దాలుగా ఒకే కుటుంబం చేతిలో ఉన్న సిద్దిపేట రాజకీయాల్లో మార్పు తప్పనిసరని సీఎం పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, ఆ ఎమ్మెల్యేను మంత్రిని చేసే బాధ్యతను తాను, మంత్రులు దామోదర్ రాజనరసింహ, వివేక్ వెంకటస్వామి తీసుకుంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల నియోజకవర్గాలకు ఒక్కోదానికి 3,500 చొప్పున మొత్తం 10,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తమ ప్రభుత్వం నిష్పక్షపాతంగా పనిచేస్తుందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీపై వస్తున్న విమర్శలకు సీఎం బదులిచ్చారు. సిద్దిపేట రైతుల మేలు కోసమే ఫ్యాక్టరీని ఇక్కడే కొనసాగిస్తున్నామని, తలుచుకుంటే దానిని తన నియోజకవర్గం కొడంగల్‌కు తరలించుకునేవాడినని అన్నారు. కానీ, స్థానిక రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేశామని చెప్పారు. తాను ఎమ్మెల్యేల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ ప్రాజెక్టుల కోసం రైతులను భయపెట్టి భూములు లాక్కుందని, కానీ తాము నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల కోసం 98.5 శాతం మంది రైతులకు మెరుగైన పరిహారం ఇచ్చి ఒప్పించామని వివరించారు."ఒక్కసారి మార్పు చేసి చూడండి.. మంచి జరుగుతుందో లేదో మీకే తెలుస్తుంది" అని సిద్దిపేట ప్రజలను కోరారు. చైతన్యవంతులైన ప్రజలు ఆలోచించి 2029లో కాంగ్రెస్‌ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలతో సిద్దిపేట రాజకీయాలు మరింత వేడెక్కాయి.బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు. ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా సదస్సులో చర్చించారు. ఈ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.1990 తర్వాత మన దగ్గర ఇంటర్నెట్ ప్రారంభమైందని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. దేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయని చెప్పుకొచ్చారు. అప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఏపీ ఉందని గుర్తుచేశారు. 1995 నుంచి నాలెడ్జ్ ఎకానమీగా ఏపీ ఉందని వెల్లడించారు. ఐటీ కంపెనీలు తెచ్చేందుకు అనేకమందితో చర్చించానని అన్నారు. భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని అన్నారు. మ్యాథ్స్, ఇంగ్లిష్‌లో భారతీయులకు మంచి పట్టు ఉందని చెప్పానని వెల్లడించారు. హైదరాబాద్‌కు ఐఎస్‌బీ తీసుకురావడానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా సౌత్‌ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐ వినియోగం, డేటా భద్రత, భవిష్యత్తు సాంకేతికతలపై చంద్రబాబు ప్రసంగం చేశారు. ముప్పై ఏళ్ల క్రితమే ఐటీ రంగంపై దృష్టి సారించామని చెప్పారు.

# ఇక్రిశాట్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... తెలంగాణ పరువు తీయొద్దు

సీఎం తెలంగాణ పరువు తీస్తున్నాడు.ఇక్రిశాట్ ఏ ఒక్క దేశానికీ చెందినది కాదు..ఇది సీజీఐఏఆర్ వ్యవస్థలో భాగమైన స్వతంత్ర అంతర్జాతీయ పరిశోధనా సంస్థ'అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. దీని ఏర్పాటులో ఎఫ్ఏఓ, యూఎన్డీపీ, వరల్డ్ బ్యాంక్ కీలక పాత్ర పోషించాయని, ప్రారంభంలో ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్లతోపాటు భారత ప్రభుత్వం, పలు దేశాల మద్దతుతో నడుస్తున్న గ్లోబల్ వేదిక అని వివరించారు. 'దాన్ని అమెరికా రీసెర్చ్ సెంటర్ అనడం దారుణం.ఇంత ప్రాథమిక విషయాలు కూడా తెలియని స్థితిలో రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు. దీంతో తెలంగాణ ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి'అని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రతి వ్యాఖ్య బాధ్యతాయుతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలని సూచించారు. ఇప్పటికైనా నోటికి వచ్చినట్టు మాట్లాడటం మానుకొని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి అని హితవు పలికారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాలుగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన ఇక్రిశాట్‌ను అమెరికాకు చెందిన సంస్థగా సీఎం అభివర్ణించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కనీస వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడి తెలంగాణ పరువు తీయవద్దని హితవు పలికారు. ఈ మేరకు హరీశ్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు.1972 నుంచి పటాన్‌చెరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గురించి కూడా సీఎంకు స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు. ఇక్రిశాట్ అనేది ఏ ఒక్క దేశానికీ చెందినది కాదని, అది ఒక స్వతంత్ర, లాభాపేక్ష లేని అంతర్జాతీయ పరిశోధనా సంస్థ అని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ సంస్థ ఏర్పాటులో ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ , ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (ఖచీణా)తో పాటు ప్రపంచ బ్యాంకు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ప్రారంభ దశలో ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ల సహకారంతో పాటు, భారత ప్రభుత్వం సహా అనేక దేశాల మద్దతుతో నడుస్తున్న ఒక గ్లోబల్ వేదికను 'అమెరికా రీసెర్చ్ సెంటర్' అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు.కేవలం ఇక్రిశాట్ విషయంలోనే కాకుండా, నల్లమల సరిహద్దులు, కృష్ణా-గోదావరి జలాలు, సుంకేసుల ప్రాజెక్టుల వంటి కీలక అంశాలపై కూడా సీఎంకు సరైన అవగాహన లేదని హరీశ్ రావు ఆరోపించారు. ఇంతటి ప్రాథమిక విషయాలు కూడా తెలియని స్థితిలో రాష్ట్రాన్ని నడపడం వల్ల తెలంగాణ ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి చేసే ప్రతి వ్యాఖ్య బాధ్యతాయుతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలని సూచించారు. ఇప్పటికైనా నోటికి ఏది వస్తే అది మాట్లాడటం మానుకుని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడటం అలవాటు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు ఘాటుగా హితవు పలికారు.ఆర్టీసీకి కొత్త పీఆర్సీ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ సిబ్బందిని ఎప్పుడు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారో చెప్పాలన్నారు.సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. కొత్త బస్సులను తెప్పించాలని కోరితే బస్సులు లేవని అంటున్నారని పేర్కొన్నారు. కొత్తవి లేకుంటే ఉన్న పాత బస్సులనే పునరుద్ధరిస్తారా చెప్పాలని డిమాండ్ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ సభను తప్పుదోవ పట్టించారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతిలో స్కాం జరిగిందని ఆరోపించారు. బియ్యం ఎగుమతి చేయడానికి పెట్టుకున్న అడ్వైజర్ ఘరానా మోసగాడు అని విమర్శించారు. ఈడీ, సీబీఐ కేసులో నమోదైన వ్యక్తిని అడ్వైజర్‌గా పెట్టుకున్నది నిజామా కాదా అని ప్రశ్నించారు. ఈ అడ్వైజర్ ఇచ్చిన సలహా వల్ల రాష్ట్రానికి నష్టం జరిగింది నిజం కాదా అని నిలదీశారు. పది లక్షల మెట్రిక్ టన్నులు ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తాం అని ఎంఓయూ చేసుకున్నాం అని, ఇదేదో పెద్ద ఇంటర్నేషనల్ అగ్రిమెంట్ అని, మా విజయం అని గొప్పలు చెప్పుకున్నారు.. ఇప్పుడు ఇదే పెద్ద స్కాంగా మారిందని అన్నారు.లక్ష మెట్రిక్ టన్నులు పిలిప్పీన్స్‌కు ఎగుమతి చేస్తామని ఎంఓయూ చేసుకున్నారని తెలిపారు. నాఫెడ్ అనే సంస్థ కాకినాడ పోర్టుకు బియ్యం రాగానే డబ్బులు చెల్లిస్తామని అంటే.. ఆ సంస్థకు కాకుండా ప్రైవేటు సంస్థకు ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. 27,500 మెట్రిక్ టన్నుల వద్దనే ఎందుకు ఆగిపోయారని ప్రశ్నించారు. మరో 7500 మెట్రిక్ టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో ముక్కిపోతున్నాయని తెలిపారు. 7500 మెట్రిక్ టన్నులు ఏడాదిగా పోర్టులో ఉంటే గోదాం, హ్యాండ్లింగ్ చార్జీల భారం పడవా అని ప్రశ్నించారు. ఆ 7500 మెట్రిక్ టన్నుల బియ్యం ముక్కిపోయాయా? పురుగులు పడ్డాయా అని అడిగారు.

# అసెంబ్లీలో హరీశ్‌రావు, ఉత్తమ్ మధ్య మాటల యుద్ధం

బంగారం స్మగ్లింగ్ వంటి సీబీఐ, ఈడీ కేసుల్లో నిందితుడిగా ఉన్న ప్రేమ్ చంద్ గార్గ్ అనే వ్యక్తిని ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఎలా నియమించుకుంటారని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై తక్షణమే 'హౌస్ కమిటీ' వేయాలని డిమాండ్ చేసిన హరీశ్ రావు... ప్రభుత్వం చెబుతున్న పది లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి లక్ష్యం కేవలం 22,750 టన్నుల వద్దే ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు.ఏడాది కాలంగా సుమారు 7,500 టన్నుల బియ్యం కాకినాడ పోర్టులో నిలిచిపోయి పురుగులు పడుతున్నాయని, వాటాల బేరసారాలు కుదరకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన ఆరోపించారు. ఒకవేళ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటే తాము చేసే ఆరోపణలపై విచారణకు సిద్ధపడాలని సవాల్ విసిరారు.హరీశ్ రావు చేసిన ఈ ఆరోపణలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తిప్పికొట్టారు. ఇవన్నీ కేవలం నిరాధారమైన ఆరోపణలని, ప్రతిపక్ష నేతలు సిఫార్సు చేసిన వారికి పదవులు దక్కలేదనే అక్కసుతోనే సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు ప్రస్తావించిన ప్రేమ్ చంద్ గార్గ్‌కు ఫిలిప్పీన్స్ బియ్యం ఎగుమతులకు ఎటువంటి సంబంధం లేదని, ఇది పూర్తిగా తెలంగాణ, ఫిలిప్పీన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన అధికారిక ఒప్పందమని స్పష్టం చేశారు. ఫిలిప్పీన్స్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం కారణంగానే ఎగుమతుల్లో కొంత జాప్యం జరిగిందని, అయితే అక్కడ అన్ని దిగుమతులపై ఆంక్షలు ఉన్నప్పటికీ కేవలం తెలంగాణ బియ్యానికి మాత్రమే మినహాయింపు లభించిందని వివరించారు. కేవలం ఒక షిప్‌మెంట్ మాత్రమే కాకినాడ పోర్టులో నిలిచిపోయిందని, అంతకు మించి అక్రమాలు ఏవీ జరగలేదని మంత్రి సభలో స్పష్టమైన వివరణ ఇచ్చారు.తెలంగాణ అసెంబ్లీలో బియ్యం ఎగుమతులపై ఈరోజు(సోమవారం) చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. భారీ కుంభకోణం జరిగిందని అవన్నీ నిరాధారమైన వ్యాఖ్యలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొట్టిపారేశారు.బియ్యం ఎగుమతుల్లో పెద్ద స్కామ్ జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు? దీనికి టెండర్లు పిలిచారా? లేదా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా? వాటి నాణ్యత ఏమైందని నిలదీశారు.ప్రేమ్‌చంద్ అనే వ్యక్తిని సలహాదారుగా నియమించడాన్నిహరీశ్‌రావు తప్పుబట్టారు. ఒక 'ఘరానా మోసగాడిని' సలహాదారుగా ఎలా పెట్టుకున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలేనని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

# చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు.ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమలపై పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు. తగినన్ని నిల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హార్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు.మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా, రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది. ప్రస్తుతం మన చమురు దిగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ యేతర దేశాల నుంచే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌పీజీ సరఫరాలో ఇబ్బందులు రాకుండా అమెరికా నుంచి కూడా దిగుమతులు చేసుకుంటున్నామని, వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదని వారు స్పష్టం చేశారు.భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్మరణీయ ముద్ర వేసిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలను స్మరించుకుంటూ దేశం నేడు 'షహీద్ దివస్' (అమరవీరుల దినోత్సవం) జరుపుకుంటోంది. వారి ధైర్యసాహసాలు, దేశభక్తి నేటికీ కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. 'భారతమాత ముద్దుబిడ్డలైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నేడు దేశం సాష్టాంగ నమస్కారం చేస్తోంది. మాతృభూమి విముక్తి కోసం వారు చేసిన బలిదానం మన జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అతి చిన్న వయస్సులోనే వారు ప్రదర్శించిన అసాధారణ ధైర్యం ప్రశంసనీయం. బ్రిటిష్ వలస పాలనను ఎదిరించి, తమ ప్రాణాల కంటే దేశమే మిన్న అని చాటిచెప్పిన ఆ వీరుల ఆశయాలు ఇప్పటికీ మనలో స్ఫూర్తిని రగిలిస్తుంటాయి' అని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్.. ఇక ప్రతి వారం బిల్లులు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త అందించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులను ఇకపై ప్రతీ వారం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో నిర్మాణ పనుల్లో జాప్యం తొలగిపోయి, ఇళ్ల నిర్మాణం వేగవంతం కానుందని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వీలైనంత త్వరగా తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపు బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని, ప్రతి వారం నిధులు విడుదలయ్యేలా చూస్తామని భరోసా ఇచ్చారు. గతంలో ఈ పథకం ప్రారంభమైనప్పుడు వారానికోసారి బిల్లులు ఇచ్చినా, ఆ తర్వాత ఆర్థిక కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఆ ప్రక్రియను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న విమర్శలను భట్టి విక్రమార్క తిప్పికొట్టారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, ఇప్పటివరకు ఉన్న పరిమితులను తొలగించి, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపజేస్తామని స్పష్టం చేశారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైదరాబాద్‌తో సహా ఇతర పట్టణ ప్రాంతాల్లో కూడా అర్హులను ఎంపిక చేయనున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. తాజాగా బిల్లుల చెల్లింపుపై భట్టి ఇచ్చిన హామీతో ఇళ్ల నిర్మాణంలో మరింత వేగం పుంజుకోనుంది.చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను ఎండగట్టారు.తమిళనాడు నుంచి బోట్లు వచ్చి రాష్ట్ర మత్స్య సంపదని అక్రమంగా దోచుకుంటున్నాయని దీంతో రాష్ట్ర మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు బోట్లు పట్టుకున్నారన్నారు. అంత కష్టపడి వాటిని పట్టుకుంటే మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో వాటిని వదిలిపెట్టారని తెలిపారు. బీదా మస్తాన్ రావ్, కావలి సీఐ కలిసి ఈ ఆపరేషన్ అమలు చేశారు. మత్స్యకార గ్రామ పెద్దకాపు తాతయ్య వీడియోలో చాలా స్పష్టంగా క్లియర్ వీరి పాత్ర కనబడుతుందన్నారు.తమిళనాడు రాజకీయ ఒత్తిళ్లతోనే చంద్రబాబు, లోకేష్ ఈ దారుణానికి ఒడిగట్టారన్నారు. పోలీసులను ఉపయోగించి పక్క ప్లాన్ అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన దారుణంతో మత్స్యకారులు ఆవేశంతో రగిలిపోతున్నారని ఈ ఘటనపై గళం విప్పుతున్న మత్స్యకారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో మత్స్యకారుల భవిష్యత్తు కోసం ప్రత్యేక హార్బర్ నిర్మాణాలు చేపట్టారన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వాటిని సైతం ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి ఆరోపించారు.

